నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 341 | శుక్రవారం, 08 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




# ఉద్యోగుల వయో పరిమితి సడలింపు?



## నిరుద్యోగులకు తీపి కబురు

- ప్రభుత్వాన్ని అభ్యర్థించిన కోదండరామ్
- ఆ దిశగా రేవంత్ రెడ్డి అడుగులు
- కేసీఆర్ పాలనలో పదేళ్ల వయో పరిమితి పెంపు
- ఈ నెలతో ముగిసిన ఆ గడువు
- తాజాగా వయోపరిమితి పెంచాలని విజ్ఞప్తులు

2

## మే 13న ఇంటర్ సప్లిమెంటరీ..ఇవాళ హాల్ టికెట్లు రిలీజ్



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ:** ఈ నెల13 నుంచి 21 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఇవాళ హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు అధికారులు రిలీజ్ చేయనున్నారు. తొలుత కాలేజీల లాగిన్ లో పెట్టి, రెండు రోజులకు స్టూడెండ్ల వాట్సప్ కు పంపించనున్నారు. విద్యార్థులు రిజిస్ట్రేషన్ నెంబర్‌తో హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. కాగా, ఈ ఏడాది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,97,997 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించారు. దీంట్లో జనరల్ విభాగంలో మొత్తం 3,69,294 మంది, ఒకేషనల్ విభాగంలో 28,703 మంది విద్యార్థులు పరీక్షలకు అటెండ్ కానున్నారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 2,67,141 మంది ఉండగా, సెకండియర్ నుంచి 1,30,856 మంది విద్యార్థులు ఉన్నారు.

## బీహార్ లో 32 మంది మంత్రులు ప్రమాణస్వీకారం




**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ:** బీహార్ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంలో కొత్తగా జరిగిన మంత్రివర్గంలోకి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ చోటు దక్కించుకున్నారు. నిశాంత్‌తోపాటు 32 మంది నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం పాట్నాలో గాంధీ మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖా మంత్రి రాజనాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, జెడియు అధ్యక్షులు నితీష్‌కుమార్‌తోపాటు పలువురు ఎన్‌డిఎ నేతలు పాల్గొన్నారు. కాగా, కొత్తగా ఏర్పడిన మంత్రివర్గంలో ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరితో సహా బిజెపికి 15 మంత్రి పదవులు, ఇక మిత్రపక్ష పార్టీ జెడియుకి 13 (ఇద్దరు డిప్యూటీ సిఎంలు : బిజేంద్ర ప్రసాద్ యాదవ్, విజయ్ కుమార్ చౌదరి), లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) : ఇద్దరు, హిందుస్తానీ ఆవామ్ మోర్చా (సెక్యులర్) : ఒకరు, రాష్ట్రీయ లోక్ మోర్చా నుండి ఒకరు మంత్రులుగా గురువారం ప్రమాణం చేశారు. మంత్రివర్గంలో ఓబిసి, ఇబిసి, హిందువులు, దళితులు, మహిళలు ఇలా వివిధ సామాజిక వర్గాలకు చెందినవారికి కేబినెట్‌లో స్థానం కల్పించారు. ప్రస్తుతం మంత్రివర్గంలో ముఖ్యమంత్రి, ఇద్దరు ఉపముఖ్యమంత్రులతో 35 మందితో కూడిన మంత్రివర్గం ఉంది.




## అంగవైకల్యం.. బలహీనత కాదు

### శరీరంతో కాదు.. మనసుతో గెలవండి

- కాళ్లు, చేతులు లేకపోయినా చరిత్ర సృష్టించిన వారెందరో..
- చూపులేకపోయినా కోట్లాది జీవితాల్లో వెలుగులు నింపిన వారున్నారు
- యూపీఏ ప్రభుత్వంతో పోలిస్తే దివ్యాంగులకు మూడు రెట్ల బడ్జెట్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

3



## తెలంగాణకు.. ప్రధాని రాక

- 10న భాగ్యనగరానికి చేరనున్న మోదీ
- మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత తొలి పర్యటన
- హైదరాబాద్ కేంద్రంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ
- భారీ జన సమీకరణ చేస్తున్నకమలనాథులు

2

## విజయ్ ప్రభుత్వ ఏర్పాటు పై గవర్నర్ బ్రేక్..!



**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ:** తమిళనాడు రాజకీయాలు తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. ఎన్నికల్లో అద్భుత విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలంపై సస్పెన్స్ కొనసాగుతోంది. మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విజయ్ చేస్తున్న వాదనతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్ ఇంకా సంతృప్తి చెందలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్టంభన నెలకొంది. గురువారం ఉదయం రాజ్‌భవన్‌కు విజయ్‌ను పిలిపించిన గవర్నర్ అర్లేకర్, ఆయన ముందు పలు కీలక ప్రశ్నలు ఉంచారు. అసెంబ్లీలో మెజారిటీకి 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాగా, కేవలం 108 మంది సభ్యులున్న టీవీకే ఎలా ప్రభుత్వాన్ని నడుపుతుందని గవర్నర్ ప్రశ్నించినట్లు సమాచారం. ఏయే పార్టీలు మీకు మద్దతు ఇస్తున్నాయో స్పష్టం చేయాలని కోరారు. బుధవారం కూడా విజయ్‌తో భేటీ అయిన గవర్నర్, ఆయన ప్రతిపాదనను తిరస్కరించిన విషయం తెలిసిందే.

## ఈ నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి



**హైదరాబాద్‌వాస్తవ తెలంగాణ:** విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే మే నెలలోనే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ స్కూల్స్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సోమాజీ గూడ ప్రెస్‌క్లబ్‌లో నాణ్యమైన విద్య -- ఫీజుల నియం త్రణపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంవీ ఫౌండేషన్ కన్వీనర్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడారు. ప్రయివేటు విద్యా సంస్థల దోపిడీ, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో అవినీతి పై ప్రభుత్వం స్పందించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి కూడా సీఎం కావడం మన ఖర్మ అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఒక్క రూపాయి పెంపు లేకుండా జీవో జారీ చేయాలని కోరారు. ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 50 నుంచి 120 శాతం వరకు ఫీజులు పెంచుతున్నార ని మండిపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. త్వరలోనే తమతో కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని కలెక్టరేట్ల వద్ద ఆందోళన చేస్తామని ఆమె హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తి గా నిలిపేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కవిత మండిపడ్డారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ఎంఎస్ -7 జీవోతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు మంగళం పాడే ప్ర యత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న రూ. 11వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకా యిలు విడుదల చేయాలన్నారు. బకాయిల కారణంగా డ్రాపౌట్స్ పెరిగిపోతున్నాయనిఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్)లో అడ్డగోలు అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ భూముల్లో, ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగు తున్న హెచ్‌పీఎస్ ఈ ఏడాది 120 శాతం ఫీజు పెంచిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయివేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఒకే వ్యక్తి గత 14 ఏళ్లుగా ఒకటే పదవిలో కొనసాగుతూ కొత్తగా వచ్చే వారికి అవినీతి పాఠాలు నేర్పుతున్నారని ఎద్దేవా చేశారు. సత్య నాదెళ్ల వంటి పూర్వ విద్యార్థులు ఇచ్చిన విరాళాలకు సం బంధించి ఎలాంటి లెక్క పత్రం లేని పరిస్థితి ఉందని విమర్శించారు. దీనికి తోడు ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితులైన కొందరు ఏకంగా 30 ఎకరాల క్యాంపస్ భూమిని కబ్జా చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు. హెచ్‌పీఎస్ పనితీరుపై సమగ్ర సమీక్ష జరిపి, తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం విద్య, వైద్యం కోసం 70శాతం ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ అధికా రంలోకి వస్తే పేదలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామ ని తెలిపారు. తాను ఇచ్చిన మాటను తప్పితే అమరుల స్థూపం స్తంభానికి కట్టేసి రాళ్లతో కొట్టాలన్నారు.

## రేషన్‌షాపుల ద్వారా జొన్న, మక్కల పంపిణీ



**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ:** రైతుల నుంచి మక్కజొన్న, జొన్న పంటను సేకరించి, రేషన్ షాపుల ద్వారా పేదలకు పంపిణీ చేసే ఆలోచన చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. తద్వారా ఆ పంటలు పండిస్తున్న రైతులకు భరోసా కల్పిస్తామన్నారు. సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకు న్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేశారు.మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేస్తామని తెలిపారు. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం వల్ల కేవలం సామాన్యులకే కాకుండా సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.



# తెలంగాణకు.. ప్రధాని రాక

## 10న భాగ్యనగరానికి చేరనున్న మోదీ

- మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత తొలి పర్యటన
- హైదరాబాద్ కేంద్రంగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- పరేడ్ గ్రౌండ్స్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ
- భారీ జన సమీకరణ చేస్తున్నకమలనాథులు

### అభివృద్ధి పనుల జాతర

మోదీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపనున్నారు.

జహీరాబాద్: ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన.

వరంగల్: పీఎం మిత్ర మెగా టెక్స్‌టైల్ పార్క్ పనులకు శ్రీకారం.

హైటెక్ సిటీ: సింధు ఆసుపత్రి ప్రారంభోత్సవం, వైద్య నిపుణులతో ముఖాముఖి.

తెలంగాణ గడ్డపై మరోసారి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 10వ తేదీన ప్రధాని హైదరాబాద్‌కు రానున్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మోదీ తెలంగాణకు వస్తుండటం ఇదే తొలిసారి కావడంతో, రాష్ట్ర బీజేపీ శ్రేణులు ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. సుమారు రూ.వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు పరేడ్ గ్రౌండ్స్ వేదికగా నిర్వహించే భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. పీఎం పర్యటన దృష్ట్యా నగరంలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. వాస్తవ తెలంగాణ



### బహిరంగ సభలో...

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. 50 నియోజకవర్గాల నుంచి దాదాపు 2 లక్షల మందిని తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, కాగజ్‌నగర్, పెద్దపల్లి నుంచి వచ్చే అభిమానుల కోసం 4 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశారు. 3 వేల ప్రైవేట్ బస్సులను కూడా ఏర్పాటు చేశారు




### మోదీ మినిట్ టు మినిట్ షెడ్యూల్ :

10వ తేదీన మధ్యాహ్నం 1:10: బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో ప్రయాణం. మధ్యాహ్నం 2:20: బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 2:30 3:00: బేగంపేట విమానాశ్రయ ప్రాంగణం లోనే అధికారిక ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు. మధ్యాహ్నం 3:15: హెలికాప్టర్‌లో హైటెక్ సిటీకి ప్రయాణం. మధ్యాహ్నం 3:30 4:30: సింధు ఆసుపత్రి ప్రారంభోత్సవం, వైద్యులతో భేటీ. సాయంత్రం 4:40: తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 5:30 6:30: రోడ్డు మార్గంలో పరేడ్ గ్రౌండ్స్‌కు చేరుకుని, భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రాత్రి 6:45: పర్యటన ముగించుకుని ప్రత్యేక విమానంలో గుజరాత్ లోని జామ్‌నగర్‌కు తిరుగు ప్రయాణం

- ప్రభుత్వాన్ని అభ్యర్థించిన కోదండరామ్
- ఆ దిశగా రేవంత్ రెడ్డి అడుగులు
- కేసీఆర్ పాలనలో పదేళ్ల వయో పరిమితి పెంపు
- ఈ నెలతో ముగిసిన ఆ గడువు
- తాజాగా వయోపరిమితి పెంచాలని విజ్ఞప్తులు

# ఉద్యోగుల వయో పరిమితి సడలింపు?

## నిరుద్యోగులకు తీపి కబురు



వాస్తవ తెలంగాణ నిరుద్యోగులకు తీపి కబురు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం వేచి చూస్తున్న నిరుద్యోగులకు వయో పరిమితం పైన కీలక నిర్ణయం వెలువడనుంది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చే నోటిఫికేషన్లలో వయో పరి మితి పెంపుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు తాజాగా వస్తున్న ప్రతిపాదనల పైనప్రభుత్వంకొత్తనిర్ణయంఅధికారికంగావెల్లడించేందుకు సిద్ధమైంది.

### సర్కార్ తుది కసరత్తు

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు తుది కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇచ్చే నోటిఫికేషన్లలో వయో పరిమితి పెంపుపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. భవిష్యత్తులో వచ్చే నోటిఫికేషన్లకు వయో పరిమితి పెంచాలని ఇప్పటికే శాసన సభ, శాసన మండలి విప్‌లు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.



### సీఎం సానుకూలత

ఎమ్మెల్సీలు కోదండరామ్, అద్దంకి దయాకర్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పదేళ్ల పాటు సడలించాలని కోరారు. తెలంగాణ ఉద్యమం సమయంలో సుదీర్ఘకాలం నోటిఫికేషన్లు రాకపోవడం, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం భర్తీ ప్రక్రియను నిర్లక్ష్యం చేయడంతో లక్షలాది మంది అభ్యర్థులు నష్టపోయారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ అంశంపై సానుకూలత వ్యక్తం చేశారు.

### ముగిసిన గడువు

కాగా, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2022లో అప్పటి ప్రభుత్వం, నిరుద్యోగులకు పదేళ్ల వయసు సడలింపునివ్వడంతో.. జనరల్ అభ్యర్థులకు 44ఏళ్లు, రిజర్వ్‌డ్ కేటగిరీలకు 49 ఏళ్లు, దివ్యాంగులకు 54 ఏళ్ల వరకు అవకాశం లభించింది. అయితే, ఈ గడువు ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసింది. ఈ నేపథ్యంలో ఉద్యోగార్థుల వయో పరిమితిని ఐదేళ్లు పెంచాలా.. లేదా పదేళ్లు పెంచాలా.. అన్న అంశంపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. జనరల్ అభ్యర్థులకు ఐదేళ్లు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పదేళ్లు సడలింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అన్ని వర్గాలకు సమానంగా పదేళ్లు పెంచితేనే న్యాయం జరుగుతుందని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. దీనిపై ప్రభుత్వం నుంచి త్వరలోనే అధికారిక నిర్ణయం వెల్లడించే అవకాశం కనిపిస్తోంది.

# కాప్రా డిసి అద్వర్యం లో కాప్రా మండలం లో విస్తృతంగా జనాభా లెక్కల ప్రక్రియ..




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం లో గురువారం జనాభా లెక్కల సేకరణ లో భాగంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానంపై మరియు స్వచ్ఛభారత్ స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్యుమరేటర్లు మరియు తన కార్యాలయ సిబ్బందితో వెల్ఫేర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ల వారిని, కూరగాయల మార్కెట్లు, పార్కులు, ప్రధాన కూడళ్ల వద్ద సెల్ఫ్ ఎనిమరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కుషాయిగూడ కూరగాయల మార్కెట్ కుషాయిగూడ బస్ టెర్మినల్, శ్రీనివాస్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, సైనిక్ పూరి ఈ సెక్టార్ పార్క్, నేతాజీ నగర్ చౌరస్తా, చిన్న చర్లపల్లి పెద్ద చెర్లపల్లి మరియు సాకేత్ రోడ్డు జమ్మిగడ్డ సర్కిల్ ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాలరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్ రాజన్, రామకృష్ణ, శ్రీనివాస్, సుధీర్, మరియు ఎస్.ఎఫ్.ఏ,లు ప్రసాద్ కుమార్ అరవింద్, సంజీవ, అశ్విన్ ప్రసాద్, నరేష్,రాజకుమార్, వసంత , మంజుల, కే.లక్ష్మి, శిరీష, పాల్గొన్నారు, ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ప్రజలను ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకొని జనాభా లెక్కల సేకరణ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు. కప్రా మండలం లో కాప్రా లో మొత్తం 2, 93వేల జనాభా కు 370ఎన్యూమరేటర్స్,57 సూపర్ వైజర్ లు, ఇందులో ఒక సూపర్వైజర్ కు 280ఇండ్లు కేటాయించి మే 11 నుండి 9వ జూన్ వరకు,జనాభా లెక్కల సేకరణ ఇంటింటి సర్వే జరుగుతుంది. అని కాప్రా సర్కిల్ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో శానిటేషన్ సూపర్ వైజర్ సుదర్శన్ మరియు సంబంధిత అధికారులు తెలిపారు.




# వికసిత భారత నిర్మాణానికి కంకణ బద్దులై మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ...

**మోదీసభను విజయవంతం చేయండి నాగారండివిజన్-5 బీజేపీ ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి వెంకటేశ్వర రావు**

**వాస్తవ తెలంగాణ న్యూస్:** మేడ్చల్ జిల్లా కీసర మండలం గురువారం నాగారం డివిజన్ పార్టీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పి వి ఆర్ మాట్లాడుతూ, ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడే జనాగ్రహ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని కోరారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇది దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఘన విజయం సాధించామని, అదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో అధికారంలో లేకపోయినా రాష్ట్రానికి సుమారు 7 823వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి వస్తున్నారని చెప్పారు.మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గుచేటని, దేశంలోని మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. తెలంగాణ రైల్వేలకు 95 వేల కోట్ల నిధులు, జాతీయ రహదారులకు వేల కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఇదే విధంగా కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేసి, చివరికి ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా బి అర్ ఎస్ పార్టీ దారిలోనే నడుస్తున్నది అన్నారు.



# గుమ్మడిదల లో 26 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మదల మున్సిపాలిటీ, మండల పరిధిలోని వివిధ వార్డులు, గ్రామాల పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 26 లక్షల రూపాయల విలువైన చెక్కులను పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు పంపిణీ చేశారు. గురువారం ఉదయం గుమ్మడిదల తహసిల్దార్ కార్యాలయం అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదన్న సమున్నత లక్ష్యంతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా ఈ పథకాన్ని ప్రవేశ పట్టడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

# అంగవైకల్యం.. బలహీనత కాదు

## శరీరంతో కాదు..మనసుతో గెలవండి

- కాళ్లు, చేతులు లేకపోయినా చరిత్ర సృష్టించిన వారెందరో..
- చూపులేకపోయినా కోట్లాది జీవితాల్లో వెలుగులు నింపిన వారున్నారు
- యూపీఏ ప్రభుత్వంతో పోలిస్తే దివ్యాంగులకు మూడు రెట్ల బడ్జెట్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



**వాస్తవ తెలంగాణ** అవయవ లోపం అనేది బలహీనత కాదని, జీవితాన్ని మరో కోణంలో గెలిచే శక్తిగా భావించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాల్లో అవయవ లోపం ఉన్నవారికి ఉపకరణాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాళ్లు, చేతులు లేక పోయినా చరిత్ర సృష్టించిన వారెందరో ఉన్నారు. కంటి చూపు లేకపోయినా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి ఎంతో మంది దివ్యాంగులు ఉన్నారని తెలిపారు. దివ్యాంగులకు సేవ చేయడం మహాభాగ్యమని, అందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే దివ్యాంగుల కోసం రూ.100 కోట్లకుపైగా వెచ్చించి ఉపకరణాలు అందించామని తెలిపారు. దివ్యాంగుల అభ్యున్నతికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోందన్నారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోలిస్తే అత్యధిక నిధులు కేటాయిస్తోందన్నారు. 466మంది దివ్యాంగులక సిరిసిల్ల జిల్లాలో ఈరోజు 84 లక్షల కేంద్ర నిధులతో 466 మంది దివ్యాంగులకు 813 పరికరాలను కొనుగోలు చేసి దివ్యాంగులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో కరీంనగర్ లో, వేములవాడలో కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పెద్ద ఎత్తున పరికరాలను పంపిణీ చేసిన విషయం మీ అందరికీ తెలిసిందేనని, త్వరలోనే దివ్యాంగులందరికీ ఉపకరణాలు అందిస్తానన్నారు.ఇవి మాత్రమే కాకుండా మహిళలు, పిల్లలు, వృద్ధుల కోసం కేంద్రం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల్లో బాలామృతం, గుడ్డు సహా పిల్లలకు అందించే పోషకాహారం కేంద్ర నిధులతో అందిస్తున్నారని తెలిపారు. కేంద్రం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయంపై.. దృష్టి పెట్టండి

## రైతన్నలకు మంత్రి తుమ్మల సూచన

- కేసీఆర్ రైతు బంధు ఎగవేస్తే రేవంత్ ఇచ్చారన్న మంత్రి
- రైతులందరికీ యూరియా ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ



**వాస్తవ తెలంగాణ** రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు ఇచ్చారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. హనుమకొండలో గురువారం ఏర్పాటు చేసిన రైతుమేళాలో మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు.


### యుద్ధం వల్ల యూరియా ఆగినా..

యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా రైతులకు అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్ అండ్ కో చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.

# చర్లపల్లి ఐ జి కాలనీ లో డ్రైనేజీ వ్యవస్థ పై (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి) డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి కి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వినతి..

## –పాల్గొన్నా బిఆర్ఎస్ నాయకులు మహేష్ గౌడ్





BANDARI LAKSHMA REDDY
M.L.A.
47-UPPAL CONSTITUENCY
TELANGANA STATE.

# 1-5-A-13/1,1st Radial Road
Sainikpuri, Kapra
Secunderabad-500 094.
Cell : 9866509939, 9186867999

Date: 07th May, 2026.

To
Sri K. Ashok Reddy Garu, IAS
Managing Director,
HMWSSB, Khairatabad,
HYDERABAD.
Sir,

Sub: Request for immediate Sanction of New Drainage System in IG Colony, Cherlapally – Regarding.

***

I would like to inform that, long-pending grievance of the residents of IG Colony, Cherlapally. In the year 2009, around 1200 houses were constructed in this colony under the JNNURM Scheme. At the time of formation of the colony, a drainage system was provided. However, at present the entire drainage system in the colony has collapsed. The drain water is now overflowing onto the roads, causing severe inconvenience to the residents. This situation is leading to multiple civic and health problems. The colony residents have repeatedly approached Greater Hyderabad Municipal Corporation officials as well as Hyderabad Metropolitan Water Supply & Sewerage Board (HMWS & SB) Hyderabad officials. However, each department has expressed that the matter does not fall under their Department, and no rectification has been taken up till now. Considering the difficulties faced by the people of IG Colony, Cherlapally.

Now, I request you to kindly examine the situation and accord necessary sanction for laying of a new drainage system in the colony at the earliest. This will help in resolving the sanitation issues and preventing further health hazards to the residents. I request you to treat this matter as urgent and do the needful.

Thanking You,

Yours Truly,
BANDARI LAKSHMA REDDY,
M.L.A.



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చెర్లపల్లి ఐజీ కాలనీ ప్రజలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (HMWSSB) మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్ రెడ్డి ని కలవడం జరిగింది. 2009 సంవత్సరంలో జేఎన్ఎన్‌యుఆర్ఎం పథకం కింద సుమారు 1200 ఇళ్లు నిర్మించిన ఐజీ కాలనీలో అప్పట్లో ఏర్పాటు చేసిన డ్రైనేజ్ వ్యవస్థ ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్నదని తెలిపారు. దీనివల్ల మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని, ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కారం కోసం కాలనీ వాసులు పలుమార్లు జీహెచ్ఎంసీ మరియు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులను సంప్రదించినప్పటికీ, శాఖల మధ్య బాధ్యతల విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఐజీ కాలనీలో తక్షణమే కొత్త డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరగా వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వాటర్ వర్క్స్ ఈ డి పంకజ ని కలవగా ఆమె త్వరలోనే పనులను పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుంది అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అమలు చేయడం లో అంగన్వాడీలది కీలక పాత్ర టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయడం లో అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలది కీలక పాత్ర అన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. గురువారం సంగారెడ్డి పట్టణం లోని మహిళా ప్రాంగణం లో అంగన్వాడీ కార్యకర్తల కు స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమం లో నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు పక్కాగా అమలు చేసే విషయం లో అంగన్వాడి లది కీలక పాత్ర అన్నారు. అంగన్వాడీ లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆన్లైన్ సేవలు పక్కాగా అమలు చేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కౌన్సిలర్ లు సంగీత మహేష్ , శ్రీకాంత్ గౌడ్ , సిడిపివో లు చంద్రకళ, జయరామ్ నాయక్ లు పాల్గొన్నారు.


# కమర్షియల్ అపార్ట్మెంట్ లలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ పై చర్యలు చేపట్టాలి..

## – ప్రజల భద్రతను పర్యవేక్షించాలి.. ఘగాన్ కుమార్..









**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం లో బహుళ అంతస్తుల నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ ఉండవు...ఈసీఐఎల్ ప్రధాన దారిపై ఉన్న మైత్రి అపార్ట్మెంట్లో సెల్లార్ పార్కింగ్ కోసం వినియోగిస్తూనే ఇతర కార్యకలాపాలకు వాడుతున్నారు ఇక్కడ ఒకటి గమనించాలి ఈ పై ఫోటోలో కనిపిస్తున్న చెక్క అట్టపెట్టల నుండి వివిధ సామాగ్రి తొలగించిన తర్వాత వాటన్నిటిని అక్కడే సెల్లార్లో భద్రపరుస్తున్నారు . రేపు ఏదైనా కరెంటు షార్ట్ సర్క్యూట్ అయిన లేదా ఇతర ఎ ప్రమాదం జరిగి మంటలు చెలరేగుతే బాధ్యత ఎవరు, ప్రాణ నష్టం జరిగితే ఇందుకు బాధ్యులు ఎవరు ఒకసారి ఆలోచించండి ఈ విధంగా ఉన్న భవనాలను జిహెచ్ఎంసి అధికారులు కావచ్చు లేదా ఫైర్ సేఫ్టీ అధికారులు కావచ్చు స్థానిక పోలీస్ శాఖ సపోర్ట్ తో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముఖ్యంగా ప్రాణ నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తాడూరి గగన్ కుమార్, సమాచార హక్కు పరిరక్షణ సమితి, జిల్లా కన్వీనర్. ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కమర్షియల్ అపార్ట్మెంట్లపై తక్షణం చర్యలు తీసుకొని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# శివసేన తెలంగాణ పార్టీలో చేరినా అక్కాల సురేష్..

## –సమాజ సేవ, హిందుత్వ బలోపేతనికి కృషి చేస్తా అక్కల సురేష్..





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు అక్కల సురేష్ హైదరాబాద్‌లోని శివసేన తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సింకారు శివాజీ సమక్షంలో అక్కల సురేష్ కుమార్ అధికారికంగా శివసేన తెలంగాణ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు. సమాజ సేవ, హిందుత్వ భావజాలం మరియు ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న శివసేన సిద్ధాంతాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు అక్కల సురేష్ కుమార్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, యువత అభివృద్ధికి మరియు సమాజ పురోగతికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా బాల్ థాకరే సమాజ సేవ, హిందుత్వ భావజాలం మరియు సామాన్య ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. బాల్ థాకరే సమాజంలో ధైర్యం, సేవా భావం మరియు నాయకత్వానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి.. పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన..**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్;**గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం..ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, తహసిల్దార్ పరమేశం, ఎంపీడీవో ఉమాదేవి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, హుస్సేన్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బండి రమేష్ కు అభినందనల వెల్లువ








**కూకట్‌పల్లి,వాస్తవ తెలంగాణ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కు అభినందనలు వెల్లువెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కమ్మ సేవా సంఘాల నాయకులు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న కమ్మ నాయకులు రమేష్ ను ఆయన నివాసంలో, కార్యాలయంలో కలిసి బొకే ఇచ్చి శాలువాలు కప్పి సన్మానించారు అభినందనలు తెలియజేశారు వీరితో పాటు వివిధ కులసంఘాల నాయకులు సైతం రమేష్ నివాసానికి పెద్ద ఎత్తునచేరుకుని అభినందించారు చైర్మన్ గా కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఇతర సంఘాల కార్పొరేషన్ ల అభివృద్ధికి సైతం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల నిబద్ధత నిజాయితీ కష్టించి పని చేసే తత్వం అందరినీ కలుపుకుపోయే విధానంతో రమేష్ సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు వివిధ హోదాల్లో పదవులను కేటాయిస్తోందన్నారు పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న రమేష్ పార్టీలో తను అనుకున్న స్థానాన్ని చేరుకోగలరని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ తనకు ఇచ్చిన పదవులను తాను బాధ్యతగా గౌరవంగా భావిస్తానని అందరినీ కలుపుకుపోతూ తన శక్తిమేరా ఆ పదవులకు వన్నెతెచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ నర్స్ డే వారోత్సవాలలో తన జ్ఞాపకాలను వెల్లడించిన టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** అంతర్జాతీయ నర్స్ డే వారోత్సవాలలో తన జ్ఞాపకాలను వెల్లడించిన టీజిఐఐసి సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి.సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యం లో సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియం లో ఇంటర్ నేషనల్ నర్సింగ్ డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నిర్మలా జగ్గారెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి రాకముందు నర్స్ గా పనిచేసిన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఒక మారుమూల గ్రామం నుండి వచ్చిన తాను నర్సింగ్ వృత్తి మీద ఎంతో ఇష్టం తో బీఎస్సీ నర్సింగ్ చదువుకున్నానని తెలిపారు. నర్స్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ వృత్తి జీవితం లో భాగంగా 8 సంవత్సరాలు కుష్టు రోగుల వార్డులో పని చేసి వారికి సేవలు అందించానని తెలిపారు. తన భర్త జగ్గారెడ్డి ప్రోత్సాహం తో ఉద్యోగం మానేసి రాజకీయాలలోకి వచ్చానని నర్సింగ్ విద్యార్థులకు తన అనుభవాలను వివరించారు.




# మర్పల్లి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాకొండాపూర్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన మర్పల్లి అలివేలు కిష్టారెడ్డిల కుమారుడు సాయి రెడ్డి వాణిల వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జెపి ఎల్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించారు. ఇట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. వివాహ కార్యక్రమానికి హాజరైన అతిథులతో పులిమామిడి రాజు ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు, మిత్రులు పవన్, అభిలాష్, వినయ్, అరుణ్ సాయి మరియు పి. ఎం ఆర్ యువసేన నాయకులు కార్యకర్తలు వివాహ వేడుకలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభం బాటసారులకు ఉపశమనం

## సర్పంచ్ /అంజమ్మ ఉప సర్పంచ్‌లి మౌలానా







**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి మే 07**వేసవి తాపానికి గ్రామస్తులతో పాటు బాటసారుల దాహార్తిని తీర్చుట నిమిత్తం చౌటకూర్ మండలంలోని తాడు దాన్ పల్లి గ్రామం లో గురువారం గ్రామ సర్పంచ్ పామేనోల్ల అంజమ్మ ఉప సర్పంచ్ మౌలానా పాలకవర్గం సభ్యులు గ్రామస్తులతో కలిసి గ్రామం బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డా. సిద్ధమ్మ, కాంగ్రెస్ నాయకులు మక్సదలి వార్డ్ సభ్యుడు బాల్రాజ్ మున్వర్ అలీ, కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు కాశీనాథ్ ఇంతియాజ్ షఫీ రసూల్ అఖిల్ బేగ్ పామెన రాములు వెంకటేష్ అనిల్ యాదగిరి పెంటయ్య చంద్రయ్య ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగం ద్వారా అధిక లాభాలు ..టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ Prateek Jain ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే TGIIC చైర్మన్ శ్రీమతి Nirmala Jaggareddy కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ SE DE AE గారు మరియు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.వ్యవసాయ శాఖ తరపున ADA , మండల వ్యవసాయ అధికారులు (MAOs), వ్యవసాయ విస్తరణ అధికారులు (AEOs) పాల్గొని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, PM-KUSUM పథకం పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శన, డ్రోన్ సాంకేతికత వినియోగంపై వివరణ ఇవ్వబడింది. రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా TGIIC చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ యంత్రాలను వినియోగించడం ద్వారా ఖర్చులు తగ్గించి అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ మరియు వ్యవసాయాభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ మరియు విద్యుత్ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మే 10న మోడీ సభను విజయవంతం చేయండి - ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మే 10 న పరేడ్ గ్రౌండ్స్ జరగబోయే బహిరంగ సభ కు ప్రజలు భారీగా తరలిరావాలని శేరిలింగంపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ లో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే బహిరంగ సభ కు రావాలని పిలునిచ్చిన ...చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి.శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, ప్రతి బస్తీ, ప్రతి అపార్ట్మెంట్ నుండి ప్రజలు భారీసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు హైదరాబాద్ విచ్చేయుచున్న సందర్భంగా మే 10 వ తేదీన పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్ లో నిర్వహించబడుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు తుల్జాభవాని ఆలయం వద్ద నుండి మియాపూర్ న్యూ కాలనీ శివాలయం వరకు శేరిలింగంపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీ లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,వారు మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ ఇంత ఘనంగా నిర్వహించిన శేరిలింగంపల్లి యువ మోర్చా నాయకులు, పదాధికారులు, కార్యకర్తలను అభినందించారు, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీ నరేంద్ర మోదీ గారు తొలిసారిగా తెలంగాణకు రావడమే కాకుండా తెలంగాణ ప్రజలపై ప్రధానికి ఉన్న ప్రేమను చాటిచెప్పేందుకే సుమారు రూ. 7,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయబోతున్నారన్నారు, రాజకీయాలకు అతీతంగా కేవలం వికసిత్ భారత్ – వికసిత్ తెలంగాణ లక్ష్యంగానే ప్రధాని గారు రాష్ట్రానికి వస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి ప్రధాని మోదీ గారి లక్ష్యమని మే 10న మధ్యాహ్నం 3:00 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బహిరంగ సభకు కులమతాలకు అతీతంగా, అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ సభలో పాల్గొని ప్రధాని మోదీ గారికి ఘనస్వాగతం పలికి, ఈ సభను విజయవంతం చేయాలని, అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి , రాధాకృష్ణ యాదవ్ ,ఎల్లేష్ ,రామ్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, రాజు శెట్టి వసంతి యాదవ్ ,అర్జున్ ,మల్లేష్ గౌడ్ ,రాజేష్ ,గణేష్, విష్ణు దత్, జితేందర్, రాము యాదవ్, నవీన్ రెడ్డి, మాన్యం యాదవ్, శ్రీనివాస్, రాము ,ఆంజనేయులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ, సాంఘిక శాస్త్రాల ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్న గీతం



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) 2026–27 విద్యా సంవత్సరానికి గాను మానవీయ, సాంఘిక శాస్త్రాలలో యూజీ, పీజీ, పీ హెచ్.డీ. కోర్సులలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ విషయాన్ని ఆ స్కూల్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ థరు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.జాతీయ లేదా రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షలలో పొందిన చెల్లుబాటు అయ్యే స్కోర్ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని, అలాగే గీతం ప్రవేశ పరీక్ష (గాట్–2026) ద్వారా కూడా అర్హత సాధించవచ్చని ఆయన తెలియజేశారు. మూడో దశ ప్రవేశ పరీక్ష ఈనెల 17న జరుగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మే 14వ తేదీలోగా అధికారిక పోర్టల్ ద్వారా ఆన్ లైన్లో సమర్పించవచ్చన్నారు.యూజీ స్థాయిలో– సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, జర్నలిజం అండ్ మీడియా స్టడీస్, సోషియాలజీ, సినిమాటిక్ ఆర్ట్స్ అండ్ డిజైన్లు ప్రధాన అంశం (మేజర్)గా బీ.ఏ. కోర్సును అందజేస్తున్నామని తెలిపారు. వీటిలో చేరిన విద్యార్థులకు వారు ఎంచుకున్న విభాగాలలో బలమైన పునాదిని అందించడంతో పాటు, వారి విశ్లేషణాత్మక, సృజనాత్మక, భావ ప్రకటనా నైపుణ్యాలను మెరుగుపరిచేలా ఆయా కోర్సులను రూపొందించామని తెలిపారు. లిబరల్ ఎడ్యుకేషన్ లో భాగంగా, విద్యార్థుల ఆసక్తి, ఆశయాల ఆధారంగా 600కు పైగా సబ్జెక్టుల కలయికలను ఎంచుకోవచ్చన్నారు.పీజీ స్థాయిలో– అప్లైడ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషులలో ఎం.ఏ. కోర్సులను అందిస్తున్నామని తెలిపారు. ఇవి ఉన్నతమైన సైద్ధాంతిక పరిజ్ఞానం, పరిశోధనా సామర్థ్యాలు, ఆచరణాత్మక అనువర్తనాలపై దృష్టి పెడతాయన్నారు.ఇక డాక్టోరల్ కోర్సులలో– అప్లైడ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు, పొలిటికల్ సైన్స్, సోషియాలజీలలో పీహెచ్.డీ. కోర్సులు ఉన్నాయని ఆయన తెలియజేశారు. ఈ రంగాలలో ఉన్నత–నాణ్యత గల పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడమే వీటి లక్ష్యమన్నారు.విద్యతో పాటు క్రీడలు, ఇతరత్రా కార్యకలాపాలు, సామాజిక పరస్పర చర్యలతో అనుసంధానించడం ద్వారా సంపూర్ణ విద్యకు జీఎస్ హెచ్ఎస్ ప్రాధాన్యత ఇస్తోందని డాక్టర్ శామ్యూల్ వివరించారు. అత్యాధునిక బోధనా ప్రయోగశాలలు, విస్తృతమైన ఇంటర్న్‌షిప్ అనుభవం, పరిశోధనపై దృష్టి సారించే అధ్యాపక బృందం సమగ్రమైన బోధనను అందించడంలో సహాయపడుతుందని తెలిపారు. విద్యాపరమైన విజయాలకు అతీతంగా విద్యార్థులను తీర్చిదిద్ది, విజ్ఞానవంతమైన దృక్పథాలు, విమర్శనాత్మక ఆలోచనల ద్వారా సమాజానికి అర్థవంతంగా దోహదపడేలా వారికి సాధికారత కల్పించడానికి గీతం కట్టుబడి ఉందన్నారు.గీతంలోని దాదాపు 33 శాతం మంది విద్యార్థులు ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలు పొందుతున్నారని, వీటిలో బోధనా రుసుము, భోజనం, వసతి ఖర్చులతో సహా పూర్తి మినహాయింపులున్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకుని, మే 17న జరిగే ప్రవేశ పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఇతరత్రా సమాచారం కోసం www.gitam.edu ను సందర్శించాలని, లేదా 888 4984 000 ను సంప్రదించాలని సూచించారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంషిగూడ డివిజన్ పరిధిలోని ఆశ నగర్ కాలనీ హైటెన్షన్ రోడ్డులో సుమారు కోటి రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ సహకారంతో డివిజన్ లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఆశనగర్ హైటెన్షన్ లైన్ లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను గురువారం ఉదయం ప్రారంభించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి .వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. డివిజన్ పరిధిలోని తిమ్మక్క చెరువు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని దోషం చెరువులలోను అతి త్వరలో గుర్రపు డెక్క తొలగింపు పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్క తొలగించడం వలన చెరువు నీటి సామర్థ్యం పెరగడంతో పాటు చెరువుల పరిశుభ్రత మెరుగుపడటం, భూగర్భ జలాలు మట్టం పెరగడం వంటి లాభాలు జరుగుతాయని తెలిపారు.

# వర్గల్ మండలం నాచారం హల్దీ వాగులో ముగ్గురు వ్యక్తుల గల్లంతు,మృతి



**సిద్దిపేట వాస్తవ తెలంగాణ న్యూస్** మృతులు మెదక్ జిల్లా నర్సాపూర్ చెందిన ఎర్రగుళ్ల ప్రశాంత్(27),వికాస్(27), కొంతమి ఆనంద్ రెడ్డి(27) గా గుర్తించిన పోలీసులు.ముగ్గురు వ్యక్తుల మృతదేహాలను వెలికి తీసిన పోలీసులు. తూప్రాన్ లో జరిగిన పెళ్లికి వెళ్లి నాచారం కు వచ్చి హల్దీ వాగులో స్నానం కోసం దిగినట్లు సమాచారం.

# జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో నీలం మధు ప్రత్యేక భేటీ

★SIR ప్రక్రియనుపారదర్శకంగా నిర్వహించండి

★ఓటర్ జాబితాలోని దొంగ ఓట్లను ప్రక్షాళన చేయండి

★బిఎల్వోలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా విధులు నిర్వహించేలా చూడండి- నీలం మధు ముదిరాజ్






**పటాన్‌చెరు వాస్తవ తెలంగాణన్యూస్** పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని, ఓటర్ల జాబితాలోని అక్రమాలను తక్షణమే ప్రక్షాళన చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్ ను గురువారం సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ఎన్నికల సంబంధిత సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, సుదీర్ఘంగా చర్చించారు.

పటాన్‌చెరులో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడటమే లక్ష్యంగా, కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని నీలం మధు కోరారు. గతంలో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున నమోదైన దొంగ ఓట్ల అంశాన్ని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు ఉండటం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఇటువంటి అక్రమ ఓట్లను గుర్తించి తక్షణమే తొలగించాలని, అర్హులైన స్థానిక ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా రూపకల్పనలో కీలక పాత్ర పోషించే బీ ఎల్ ఓ ల తీరుపై ప్రత్యేక దృష్టి సారించి బీ ఎల్ ఓ లు కేవలం కార్యాలయాల్లో కూర్చుని జాబితా తయారు చేయకుండా, ప్రతి ఇంటికీ వెళ్లి సమగ్ర క్షేత్రస్థాయి సర్వే నిర్వహించేలా కఠిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించినప్పుడే నిజమైన ప్రజా తీర్పు వెలువడుతుందని, ఇందుకోసం జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధి పనుల్లో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రి అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన.గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గురువారం గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో హెట్రో పరిశ్రమ సౌజన్యంతో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అదనపు అంతస్తులు, పశువుల ఆసుపత్రిలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సహకారంతో 33 లక్షల రూపాయలు నిర్మించి తలపెట్టిన అదనపు గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం..ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయం అదనపు అంతస్తుల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన పరిశ్రమల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## బండి రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ను, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా నియమితులైన పరుచూరి మురళిని కమ్మ సంఘం నాయకులు బొడ్డు రవిశంకర్, గంగవరపు ప్రసాద్ , కలగర శ్రీను, కండెపనేని రత్నాకర్, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్, సుబ్బారావు , గాదె శివ చౌదరి,కొల్లి అనిల్, శ్రీమతి తులసి , శ్రీమతి ఇందిర, చంద్రశేఖర్ , నరేష్ , సతీష్ , కామినేని శ్రీనివాసు, రత్నాచారి, తదితర సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బండి రమేష్, పరుచూరి మురళి సమాజ సేవా దృక్పథంతో ప్రజలకు మరింత చేరువై, తెలంగాణ కమ్మ సమాజ అభివృద్ధి, సంక్షేమానికి విశేష సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గౌరవ సూచకంగా నాయకులను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అదేవిధంగా అభివృద్ధి, పచ్చదనం, సామాజిక బాధ్యతకు ప్రతీకగా మొక్కలను బహూకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో నాయకుల సేవా స్ఫూర్తి, ప్రజల పట్ల ఉన్న అంకిత భావాన్ని సభ్యులు ప్రశంసించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి, ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ కుమార్ కి, రాజ్యసభ సభ్యులు శ్రీమతి రేణుకా చౌదరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభ్యున్నతికి కట్టుబడి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.



# మా టీమ్‌కు..స్పిరిట్ ఉంది!

- ప్రభాస్ సినిమా రిలీజ్ డేట్‌పై క్లారిటీ
- ప్రస్తుతం షూటింగ్ జరుగుతుందని వివరణ

రెబల్ స్టార్ ప్రభాస్ సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో స్పిరిట్ తెరకెక్కుతోన్న సంగతి త తెలిసిందే. ప్రభాస్ ఇతర సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా? స్పిరిట్ కి మాత్రం కావాల్సినంత సమయాన్ని కేటాయించి పని చేస్తున్నారు. అయితే ఈ సినిమా రిలీజ్ విషయంలో రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. సినిమా విడుదల వాయిదా పడిందంటూ వస్తోన్న వార్తలు అభిమానుల్లో ఆందోళనకు దారి తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఈ అంశంపై చిత్ర బృందం స్పందించింది. వాయిదా పడిందనే వార్తల్లో వాస్తవం లేదని అన్నీ అనుకున్న ప్రణాళిక ప్రకారమే జరుగుతున్నాయని మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరిగే అనవసరపు ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. సమాచారం ఏదైనా? ఉంటే స్వయంగా తామే వెల్లడిస్తామని నిర్మాణ సంస్థ స్పష్టం చేసింది. ప్రభాస్ రేంజ్ సందీప్ క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాను పాన్ ఇండియా లెవల్లో గ్రాండ్‌గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నామన్నారు . ఈ చిత్రంలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా మార్క్ యాక్షన్, ఎమోషన్స్‌తో తెరకెక్కుతున్న ప్రాజెక్టు ఇది. త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. యానిమల్ లో రొమాంటిక్ సన్నివేశాలను దృష్టిలో పెట్టుకుని డార్లింగ్‌త్రిప్తి మధ్య ఎలాంటి సన్నివేశాలుంటాయనే చర్చ ఇప్పటికే మొదలైపోయింది. ఇద్దరి మధ్య రొమాన్స్ పీక్స్ లో ఉంటుం దని డిస్కషన్ జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ విషయంలో సందీప్ పక్కా ప్రణాళికతోనే బరిలోకి దిగాడు. ఇలాంటి భారీ బడ్జెట్ సినిమాల విషయంలో ప్రీప్రొడక్షన్ పనులు అత్యంత కీలకం. సందీప్ రెడ్డి వంగా ప్రతి విషయంలోనూ పర్‌ఫెక్ట్‌గా ఉండాలని కోరుకుంటారు. అందుకే స్క్రిప్ట్ , టెక్నికల్ అంశాలపై ఎక్కువ సమయం కేటాయించి పని చేసారు. అంతా పక్కాగా ఒకే అయిన తర్వాత సెట్స్ కు వెళ్లారు.

# మీసాల..భాగ్యం!

## లెనిన్‌లో కొత్త గెటప్

అక్కినేని వారసుడు అఖిల్ అక్కినేని హీరోగా, దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న తాజా చిత్రం లెనిన్ ప్రస్తుతం టాలీవుడ్ లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ఆ సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే కొత్త లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ఇప్పుడు ఆ పోస్టర్ హాట్ టాపిక్ గా కూడా మారింది. రాయలసీమ నేపథ్యంలో రూపొందుతున్న లెనిన్ చిత్రం లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. సితార ఎంటర్టైన్మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఆ సినిమా జూన్ 26న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన వారేవా వారేవా పాట, అలాగే ఫస్ట్ లుక్ పోస్టర్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. అఖిల్-భాగ్యశ్రీ కెమిస్ట్రీపై అభిమానులు పాజిటీవ్ గా స్పందించారు. ఇలాంటి సమయంలో భాగ్యశ్రీ బర్త్ డే సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఆసక్తి డబుల్ చేసింది. ఫస్ట్ లుక్ లో సాధారణంగా లంగాఓణీలో గ్రామీణ యువతిగా కనిపించిన ఆమె, ఇప్పుడు పూర్తిగా భిన్నమైన గెటప్ లో దర్శనమిచ్చారు. కిరీటం ధరించి, మీసాలతో యోధురాలిగా కనిపించిన ఆ లుక్ సినిమా స్టోరీ లైన్ పై కొత్త సందేహాలు రేకెత్తిస్తోంది. భారతి అనే పాత్రలో నటిస్తున్న భాగ్యశ్రీ.. బర్త్ డే పోస్టర్ లో మైథలాజికల్, రాజుల కల్చర్ చెందిన శైలిని రిఫ్లెక్ట్ చేసేలా కనిపించింది. ఒకవైపు ప్రేమకథలో భాగమైన హీరోయిన్ గా కనిపిస్తూ, మరోవైపు ఇలాంటి యోధురాలి గెటప్ లో ఇప్పుడు కనపడడం కథలో టైమ్ ట్రావెల్ లేదా ఫ్లాష్ బ్యాక్ అంశాలు ఉన్నాయా అనే అనుమానాలను కలిగిస్తోంది.




# బికినీలో శ్రియా!

కుర్రాళ్లకు ఉక్కిరిబిక్కిరి



43 సంవత్సరాల వయసులో కూడా తన అందంతో, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ గ్లామర్ డోస్ తో అభిమానులను అలరిస్తోంది శ్రియా శరణ్. సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా వరుస పెట్టి అవకాశాలు అందుకుంటూనే.. మరోవైపు తన అందంతో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అందులో భాగంగానే కొన్ని ఫోటోలు పంచుకుంది ఈ ముద్దుగుమ్మ. బీచ్ సైడ్ బికినీ ధరించి.. అందాలు ఆరబోస్తూ అభిమానులగుండెల్లో గుబులు పుట్టించింది .ముఖ్యంగా ఈమె గ్లామర్ ఫోటోలు చూసి హీటెక్కిపోతున్నారు. అంతలా తన అందంతో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది శ్రియా శరణ్. ప్రస్తుతం ఇన్స్టా గ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈమధ్య కాలంలో తన కూతురితో కలిసి ఇంస్టాగ్రామ్ వేదికగా ఫోటోలు పంచుకుంటూ ఆ పాపకి కూడా ఊహించని క్రేజ్ అందిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే తెలుగులో రాజమౌళి దర్శకత్వంలో రామ్ చరణ్, ఎన్టీఆర్ కాంబినేషన్లో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాలో అజయ్ దేవగన్ సరసన నటించి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈమె రీ ఎంట్రీ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూడగా.. అలా అభిమానుల ఆకలి కూడా తీర్చేసిందని చెప్పవచ్చు. అలాగే తేజ సజ్జ హీరోగా వచ్చిన మిరాయ్ అనే పాన్ ఇండియా సినిమాలో కూడా నటించి తన అద్భుతమైన పర్ఫామెన్స్ తో మరోసారి అందరి దృష్టిని ఆకట్టుకుంది. అలా సెకండ్ ఇన్నింగ్స్ లో కూడా వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇప్పుడు కూడా అదే స్పీడులో అవకాశాలు అందుకోవడం నిజంగా గొప్ప విషయం అనే కామెంట్లు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ వయసులో కూడా తన అందాలతో కుర్ర హీరోయిన్లకి పోటీ ఇస్తూ మరింత బిజీగా మారింది ఈ ముద్దుగుమ్మ.

# ఇబ్రహీంతో రిలేషన్

అబ్బే నేను సింగిల్ అంటున్న పాలక్

టెలివిజన్ స్టార్ నటి శ్వేతా తివారీ నట వారసురాలిగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన పాలక్ తివారీ ప్రస్తుతం తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాలతోనే సోషల్ మీడియాలో ఎక్కువగా లైమ్‌లైట్ లో ఉంటోంది. తన అందచందాలతో కుర్రకారును ఆకట్టుకుంటున్న ఈ బ్యూటీ తాజాగా తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సింగిల్‌గా ఉన్నానని పాలక్ చెబుతున్నా..బయట జరుగుతున్న ప్రచారం మాత్రం అందుకు భిన్నంగా ఉండటంతో నెటిజన్లు ఆసక్తికర చర్చ మొదలుపెట్టారు. ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అల్లాబాడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాలక్ తివారీ తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తాను ప్రస్తుతం 'సింగిల్'గానే ఉన్నానని స్పష్టంగా వెల్లడించారు. . అయితే సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో పాలక్ ప్రేమలో ఉన్నట్లు గత కొంతకాలంగా బాలీవుడ్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. పలుమార్లు వీరిద్దరూ జంటగా కెమెరా కంటికి చిక్కినా పాలక్ మాత్రం తనకు ఎవరితోనూ మొహబ్బత్ లేదని చెప్పడం గమనార్హం.





# బాలీవుడ్‌లో..కాక్‌టెయిల్!

- ఆశగా ఎదురుచూస్తున్న రష్మిక
- హిట్ పక్కా అంటున్న నేషనల్ క్రష్

హీరోయిన్ల కెరీర్ పెళ్లి తర్వాత ముగిసిపోతుందనే? ఆలోచనలు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. ముఖ్యంగా సౌత్ హీరోయిన్లు పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్ వంటి పెద్ద మార్కెట్‌లో జెండా పాతడం కొత్త ట్రెండ్‌గా మారింది. జవాన్` సినిమాతో నయనతార సృష్టించిన రికార్డులే దీనికి నిదర్శనం. ఇప్పుడు అదే బాటలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. రష్మిక మందన్న-విజయ్ దేవరకొండ ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రష్మిక నటిస్తోన్న మొదటి బాలీవుడ్ చిత్రం కావడంతో కాక్టెయిల్ 2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 19న విడుదలవుతున్న ఈ సినిమాతో రష్మిక హిందీ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో? అన్నది ఆసక్తికరంగా మారింది. గతంలో దీపికా పదుకొనేకు మంచి బ్రేక్ ఇచ్చిన కాక్టెయిల్ ఫ్రాంచైజీలో రష్మిక భాగం కావడం ఆమె కెరీర్‌కు ప్లస్ పాయింట్ గా మారుతుంది.నయనతార పెళ్లి తర్వాత షారుఖ్ ఖాన్ సరసన నటించి(జవాన్) సెన్సేషన్ సృష్టించినట్లుగానే రష్మిక కూడా ఈ సీక్వెల్‌లో షాహిద్ కపూర్, కృతి సనన్ వంటి స్టార్లతో స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. పెళ్లి అనేది ఒక నటి సృజనాత్మకతకు అడ్డంకి కాదని నిరూపించడానికి ఆమె ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా రష్మికలోని టాలెంట్‌ను గుర్తించి ఆమెకు వైవిధ్యమైన పాత్రలను ఆఫర్ చేస్తున్నారు. కాక్టెయిల్ 2 చిత్రంలో రష్మిక పాత్ర ఎంతో గ్లామరస్‌గా, ఎమోషనల్‌గా ఉండబోతోందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794